ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 31 మే, 2025 | పేజీలు : 08

## ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం




# ఇసుక మేటలు అక్రమార్కులకు కాసులు

### గోదావరి పరీవాహక ప్రాంత భూములపై దళారులు, కాంట్రాక్టర్ల కన్ను
### రైతుల పేరుతోనే పర్మిషన్లు.. తర్వాత కాంట్రాక్టర్లదే హవా
### అనుమతి ఒకచోట తవ్వేది మరోచోట




**ప్రజాపక్షం/వాజేడు:** పంటలు సాగు చేసే భూముల కంటే ఇసుక మేటలు వేసిన పట్టా భూములకు మాత్రమే డిమాండ్ ఉన్నది. ఎకరానికి సుమారు లక్ష రూపాయల వరకు కౌలు చెల్లించేందుకు దళారులు, కాంట్రాక్టర్లు ముందుకు వస్తుండడంతో రైతులు వారి వైపే మొగ్గు చూపుతున్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో మూడేళ్లుగా ఇసుక మేటల తొలగింపును అటవీశాఖ అధికారులు అడ్డుకున్నా, ఇటీవల మళ్లీ మొదలైంది. ప్రక్రియ జోరుగా సాగుతుండడంతో దళారులు, కాంట్రాక్టర్లు అలాంటి భూముల కోసం వెతుకుతున్నారు. మొదట కాంట్రాక్టర్లు, దళారులు ఇసుక మేటలు వేసిన భూములున్న రైతులతో ఒప్పందం కుదుర్చుకొని, ఇసుక మొత్తం తీసేవరకు అనుమతి పొందుతారు. ఇందుకు ఏడాది నుంచి మూడేళ్లు పట్టే అవకాశం ఉన్నది. గతంలో ఎకరానికి రూ.80వేల వరకు కౌలు చెల్లించగా, ఈ ఏడాది తాజాగా రూ.లక్ష వరకు ఇస్తామంటూ రైతులతో అగ్రిమెంట్ రాయించుకుంటున్నారు. అయితే, కొంతమంది దళారులు కౌలుకు తీసుకుని డబ్బులు సరిగ్గా చెల్లించకుండా ఇబ్బంది పెడుతుండడంతో అనేక చోట్ల రైతులు ఇసుక తొలగింపును అడ్డుకున్న ఘటనలు కూడా ఉన్నాయి. వాజేడు మండలం ధర్మారం గ్రామంలో పంట భూముల్లో వేసిన ఇసుక మేటలను తొలగించేందుకు రైతులకు ఆర్థిక స్థోమత లేని కారణంగా దళారులపై ఆధారపడుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఇసుక మేటల తొలగించుకోవడం వల్ల నేల బయటపడితే మళ్లీ వ్యవసాయం చేసుకునే అవకాశం కోసం అనుమతి ఇస్తుంది. కానీ అంతా నిబంధనలకు విరుద్ధంగానే జరుగుతున్నది. 10 నుంచి 20 అడుగుల లోతు వరకు తవ్వినా మట్టి రావడం లేదు. ఇసుక తొలగించిన తర్వాత తిరిగి వ్యవసాయం చేసుకునేందుకే అనుమతి ఇస్తున్నప్పటికీ ఎక్కడ ఎకరం భూమి కూడా సాగులోకి రాలేదు. ఇసుక మేటల తొలగింపు పేరుతో జరిగే దందాలో స్థానికంగా కొందరు దళారులు జోక్యం చేసుకుని బడా పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. దీంతో రైతుల కంటే దళారులే లక్షల్లో లాభపడుతున్నారు. ఇక రైతులకు సకాలంలో కౌలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్న వారు కూడా ఉన్నారు.

### తవ్వకాల్లో అక్రమాలు

ఇసుక మేటల తొలగింపు పేరుతో నిర్వహించే క్వారీల్లో కొందరు కాంట్రాక్టర్లు, దళారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇసుక మేటల తొలగింపునకు రెవన్యూ అధికారులు ఉమ్మడి సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తారు.అయితే, కొందరు దళారులు, కాంట్రాక్టర్లు అనుమతి పొందిన భూమిలోనే కాకుండా వాటి పక్కన ఉన్న భూముల్లో కూడా ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా టీఎస్ఎండీసీ, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోంది. గోదావరి పరీవాహక ప్రాంతంలోనే ఈ దందా ఎక్కువగా జరుగుతున్నది. అనుమతి లేకుండా అధికారులకు మాముళ్లు ముట్టజెప్పి ఇసుక తీసుకునేందుకు అలవాటు పడిన కాంట్రాక్టర్లు కౌలు ధరలు పెంచేస్తున్నారు. మీటరు లోతు కంటే ఎక్కువ ఇసుక తీయొద్దనే నిబంధన ఉన్నప్పటికీ అటు కాంట్రాక్టర్లు, ఇటు అధికారులు పట్టించుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా

తరువాయి 2లో

## భూ భారతిని అవగాహనతో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూ భారతిని అవగాహనతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భూ భారతి పోర్టల్‌పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ తహాశిల్దార్లకు అగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, సజావుగా పూర్తి చేస్తూ వేగవంతంగా చేపట్టాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలోనే పూర్తిచేయాలన్నారు. సంబంధిత గ్రామాలకు వెళ్లే అధికారులు ఆయా గ్రామాల భూ రికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ హనుమంత నాయక్, జనగామ ఆర్డీవో గోపిరామ్, తహాశిల్దార్లు, డిప్యూటీ తహాశిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర హెల్త్ డైరక్టర్



2 లో



# తేమ శాతాన్ని పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/గణపురం:**శుక్రవారం గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,గణపురం మండలంలోని బుర్రకాయల గూడెంలోని ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా లక్ష్మారెడ్డిపల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు తేమ శాతాన్ని పరిశీలించి నిర్దేశిత శాతం తేమ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. గణపురం మండలం బుర్రకాయలగూడం వద్ద ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ని పరిశీలించి మిల్లర్‌తో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలకుండా వా హనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకోవా లని, అందుకు తగినంత మంది హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించాలని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రతి రైస్ మిల్లు వద్ద రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేసి దాన్యం వాహనాలు రోజుల తరబడి ఉంచొద్దని తక్షణమే దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం వరకు 12,319 మంది రైతుల నుండి 74,425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ సీజన్ లో 43,990 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు విలువ 172.66 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.68 కోట్లు చెల్లింపులు జరిగాయని అన్నారు. గత సంవత్సరం ఈ సీజన్ నాటికి కొనుగోలు చేసిన దానికంటే ఈ సీజన్ లో 30435 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో ధాన్యాన్ని తరలిస్తాం

## రైతులు ఆందోళన చెందవద్దు

## జిల్లా అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం, తొర్రూరు :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసి నిల్వ ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం, మాటేడు, దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల, నర్సింహులపేట మండల కేంద్రాల్లో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వాహకులు, రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో కేవలం 200మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, శుక్రవారం సాయంత్రం లోపు మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో



ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించి లారీల్లో లోడు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ కూడా శుక్రవారం సాయంత్రం లోగా పూర్తిస్థాయిలో ధాన్యాన్ని తరలించడం జరుగుతుందన్నారు. కుమ్మరికుంట్ల గ్రామంలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. నర్సింహులపేట మం డల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, రవాణాలో కొంతజాప్యం ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు, హమాలీలతో సంబంధిత రైతులు ఆకుతోట రఘుపతి, బొమ్మశెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేశ్, జాటోతు శ్రీను, తండబోయిన వెంకన్నలతో మాట్లాడుతూ పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు. సాయంత్రంలోపు ఈకేంద్రంలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని చెప్పారు.

### అధికారుల తీరుపై ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు....

ధాన్యం సేకరణ, రవాణాపై అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం, శనివారం వర్షాలు పడే అవకాశం ఉన్నందున తగిన విధంగా ధాన్యం కేంద్రాల నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని, రైతులు ఎలాంటి భయాందోళనకు చెందాల్సిన అవసరం లేదన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని కోరారు. ధాన్యం కేంద్రాల్లో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లయి కృష్ణవేణి, తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చెడు మార్గాన్ని

# విస్మరించాలి

## పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ

ప్రజాపక్షం/వర్ధన్నపేట: యువత చెడు మార్గాలను విస్మరించి క్రీస్తును అనుసరించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని వర్ధన్నపేట ఎన్ఐసిజీవో పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎన్ఐసిజీవో చర్చిలో యూత్ ఫస్టివల్ నిర్వహించారు. ఈ యూత్ ఫస్టివల్ కు మినిస్ట్రీ యూత్ స్పీకర్స్ అభిషేక్ చాకో, జెర్మియా ఫబ్, థామస్, టామ్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ మాట్లాడుతూ యువత ప్రయాణించాల్సిన మార్గం, దేశాభివృద్ధిలో యువత యొక్క పాత్ర అనే అంశాలపై యూత్ ఫస్టివల్ లో వివరించారు. యువత చెడుమార్గంలో నడవకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని సూచించారు. చెడు వ్యసనాలను విస్మరించి మంచి సంకల్పంతో జీవిస్తూ సమాజ సేవలో గుర్తింపు పొందాలన్నారు. సన్మార్గంలో నడిచేందుకు క్రీస్తు బోధనలు అనుసరించి సన్మార్గంలో అనుసరించాలని అన్నారు. నేటి యువత దేశాభివృద్ధి కోసం ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మద్యపానం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి వెంకటేశ్వర్లు, సిలువేరు ఆనందం, కొండేటి కుమారస్వామి, గాయల సుమన్, కొండేటి దీవెన్, టైసన్, సతీష్ పాల్, అభిలాష్, పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## మండల ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నిమ్మల మనోహర్

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:** ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మండల ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నిమ్మల మనోహర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం జరిగింది అని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులకు కమిటీని ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు జారీ చేసి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించి, తెలంగాణ సాంస్కృతిక విభాగంలో 1000 ఉద్యోగాలు కల్పించి, తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్ కల్పించే విధంగా చేయాలని, అంతేకాకుండా



తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత రైల్వే ,బస్సు పాస్, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుల కుటుంబ పరిస్థితి అగామ్య గోచరంగా మారిందని, వారి ఆరోగ్య పరిస్థితులు కూడా విషమిస్తున్నాయని, అందుకే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తమ వైఖరిని ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపాక శ్రీనివాస్, పుట్ట ప్రతాప్, మర్రి అమరేందర్, చదరం రాధమ్మ, చదిరం ఎల్లమ్మ, పల్లె సమ్మక్క,ముద్రకోళ్ల శాంతమ్మ ,పోతుర బోయిన వజ్రమ్మ, గుగులోతు కమలాబాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు, అజరా హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తొర్రూరులో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు ఫౌండర్, చైర్ పర్సన్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం కొనసాగుతుందన్నారు. ఈ శిబిరాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. ఈ శిబిరంలో అనేక విభాగాల్లో ప్రముఖ వైద్యులు తమ సేవలు అందిస్తారని చెప్పారు. ముఖ్యంగా జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్, గర్భిణీస్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు, ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ, నరాల సంబంధిత వైద్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వీలుంటుదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు

# జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.మండల అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు మృధుస్వభావి,తన తండ్రి ఆశయ సాధన కోసం పరితపించే నాయకుడు,కక్ష సాధింపు రాజకీయాలు చేయకుండా ప్రజాసేవ లక్ష్యంగా కొన్ని దశాబ్ధాలుగా ప్రజాసేవా చేస్తున్న శ్రీధర్ బాబు భవిష్యత్‌లో తన సేవాలను మరింత విస్తరింప చేస్తూ రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బండి రవిందర్,నాంపెల్లి వీరేషం,బండ



శ్రీకాంత్,పెరుమాండ్ల క్రాంతి,కత్తి సంపత్,కోయ్యల చిరంజీవి,దొంతుల శ్రీనివాస్,వంగ నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఇసుక మేటలు అక్రమార్కులకు కాసులు

(మొదటి పేజీ తరువాయి)

తవ్వకాలు జరుపుతుండడంతో భూ గర్భజలాలు అడుగంటిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే.

### వేలల్లో కౌలు.. లక్షల్లో వసూలు

ఇక కౌలు ధర తక్కువగా చెల్లించి అనుమతి వచ్చిన తర్వాత క్వారీల్లో ఇసుక అమ్ముకొని కాంట్రాక్టర్లు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. ఇసుక మేటల తొలగింపు పేరుతో నిర్వహించే క్వారీకి అనుమతి వచ్చిన తర్వాత టీఎస్ఎండీసీ ద్వారా ఇసుక అమ్మకాలు కొనసాగుతాయి. రైతుల పేరుతోనే అనుమతి పొందినా తర్వాత కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యం. పేరుకే రైతు, అంతా కౌలుదారులదే పెత్తనం, రైతుల తరఫున కాంట్రాక్టర్లు యంత్రాలను సమకూర్చుతారు. క్వారీ నడిచే సమయంలో కాంట్రాక్టర్లు, అధికారుల మధ్యే లావాదేవీలు నడుస్తుంటాయి. లారీకి లోడింగ్‌కు చార్జీలు అదనమంటూ వసూలు చేస్తున్నట్లు సమాచారం క్వారీల్లో ఉన్న ఇసుక నాణ్యతను బట్టి కాంట్రాక్టర్లు కోట్లల్లో డబ్బులు సంపాదిస్తున్నారు. ఇలా అక్రమంగా డబ్బు సంపాదించే అవకాశం ఉండడంతో కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులు ఇసుక క్వారీలు పొందేందుకు పోటీ పడుతున్నారు.

### టేకులగూడెం ఇసుక క్యారీలో అవకతవకలు తహాసిల్దార్‌కు వినతి పత్రం

సిపిఐ (ఎం), బిఆర్ఎస్ వాజేడు మండల పార్టీలు ఉమ్మడిగా తహాసిల్దార్ కి ధర్మారం పట్టా ల్యాండ్ ఇసుక ర్యాంపు పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అనుమతి పొందిన సర్వే నెంబర్లు కాకుండా వాటి పేరు మీద గోదావరి నుండి ఇసుక తరలింపుకు పాల్పడుతున్న అక్రమార్కులపై అనుమతి పొందిన సర్వే నెంబర్లు భూమి పూర్తిగా గోదావరి ఒడ్డుపై ఉన్నందున ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి ఇసుక ర్యాంపు నిర్వహిస్తూ మండల సహజ వనరులను కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న గుత్తి దారులపై చర్యలు తీసుకోవాలని ర్యాంపును నిలుపుదల చేయాలని సిపిఐ (ఎం), బీఆర్ఎస్ పార్టీల తరఫున తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# డిఎంహెచ్ఒ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర హెల్త్ డైరక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయాన్ని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర డైరక్టర్ బి రవీందర్ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన డీఎంహెచ్‌వో, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాలను సమీక్షించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాను అన్ని ప్రోగ్రాంలలో మొదటి స్థానంలో ఉంచాలన్నారు. సీజన్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా ఫీవర్ సర్వేలను ఆశాలు, ఏఎన్ఎంల ద్వారా నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌వో సబ్‌సెంటర్‌లను సందర్శించి తగు సూచనలను వారికి అందిస్తూ జిల్లాను మంచి స్థానంలో ఉంచాలన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నకిలీ విత్తనాలు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు యాసంగి వరి ధాన్యం బోనస్ వెంటనే వేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కూనూరు గ్రామంలో రైతు సంఘం గ్రామ కార్యదర్శి సాగ శ్రీను అధ్యక్షతన సమావేశం జరుగగా సోమయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వచ్చే ప్రమాదం ఉందని, రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని కావున అధికారులు అప్రమత్తమై నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాగ శ్రీను నాగరాజు, నాగేష్, భరత్, యాదగిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏవో నాగమాధురి అన్నారు. శుక్రవారం మండలంలో పలు విత్తన, ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా రసీదు ఇవ్వాలన్నారు. విత్తన అమ్మకాల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏఈవో జనార్ధన్, తదితరులున్నారు.

# నేడు ఢిల్లీ నుంచి మంద కృష్ణ మాదిగ రాక

## ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు




**ప్రజాపక్షం/హనుమకొండ :** భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును స్వీకరించి ఢిల్లీ నుండి నేడు మందకృష్ణ మాదిగ వరంగల్ నగరానికి విచ్చేయుచున్నారని, ఘనంగా స్వాగతం పలకడానికి వరంగల్ రైల్వే స్టేషన్ వేదికగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశ్రీ పురస్కారం మందకృష్ణ మాదిగ కి లభించడం మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. తరతరాలుగా సమాజం నుండి వెలివేతకు అంటరానితనాన్ని గురై అవమాన పడ్డ జాతికి మంద కృష్ణ మాదిగ వల్లనే నేడు గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఆధునిక భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడ్డ ఒకే ఒక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రలో నిలబడుతుందని అన్నారు. ఇంత గొప్ప ఉద్యమాన్ని నడిపించిన మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని చూసి మాదిగ జాతి అలాగే సమాజం గర్వపడుతుందన్నారు. పద్మశ్రీ పురస్కారం స్వీకరించి ఢిల్లీ నుండి నేరుగా వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ గారికి ఘనంగా స్వాగతం పలకడం మాదిగ జాతి బాధ్యత అని అన్నారు. మంద కృష్ణ మాదిగ, సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకుంటారని,అక్కడ ఘనంగా స్వాగతం పలుకుతామని, అక్కడ నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేసిన తర్వాత రైల్వే స్టేషన్ నుండి వాహనాల ద్వారా ర్యాలీగా హెడ్ పోస్ట్ ఆఫీస్, వరంగల్ చౌరస్తా, పోచమ్మ మైదానం, ఎంజీఎం, ములుగు రోడ్డు, హన్మకొండ చౌరస్తా, అశోక జంక్షన్ నుండి హనుమకొండ బస్టాండ్ మీదుగా కాలోజీ కళాక్షేత్రం వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. అనంతరం కాళోజి కళాక్షేత్రంలో జాతీయ స్థాయిలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయిలో అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ శ్రేణులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, ఎంఎస్పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైకె విశ్వనాథ్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎస్ నరేంద్ర బాబు మాదిగ, పుట్ట రవి మాదిగ, కొయ్యడ మల్లేష్ మాదిగ, మంద రాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ,ఎంవైఎస్ జాతీయ నాయకులు చేతల్ల శివ మాదిగ కందికట్ల విజయ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆచూకీ చెప్పండి బహుమతి పొందండి

### ఎస్ఐ టివిఆర్ సూరి



**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన రాంపూరీ రాజేష్ అలియాస్ ఎంపురం రాజేష్ తండ్రి కొట్టెన్న కోర్టుకు హాజరు కాకుండా 2018 సంవత్సరంలో నమోదైన కేసు క్రైమ్ నెంబర్ 104/201 కేసులో తప్పించుకుని తిరుగుతున్నాడని ఆయన ఆచూకీ తెలిపిన పట్టించిన వారికి తగిన పారితోషికం ఇవ్వనున్నట్లు స్థానిక ఎస్సై సూరి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాజేష్ 8 కేసుల్లో నిందితుడిగా ఉండి గత కొంత కాలంగా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతూ కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదన్నారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు 8712670092, 8712670093కి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని వారి పేర్లను గొప్యంగా ఉంచుతామణి పట్టించిన వారికి బహుమతి రూపంలో వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని ఎస్సై సూరీ తెలిపారు.

## సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు. శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13 వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్‌శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేం ద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేం ద్రం వద్ద అత్యవసర మం దులతో పాటు ఏఎన్ఎం, సిబ్బందిని నియమించాలని వైద్యాధికారికి సూ చించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్‌కు అవకావం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ పాణి, డిఎంహెచ్ఓ గోపాల్‌రావు, ఆర్‌టిసి డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

### ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పాఠశాలలో విద్యా ప్రమాణాలకు కృషి చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సాతనిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువతతో సమావేశం నిర్వమించారు.ఈ సందర్భం గా నూతన విద్యా సంవత్సరానికి బడిబాట, పాఠశాల అడ్మిషన్స్,మౌళిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాలను పెంచడంపై చిర్చించారు. .ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచవ కోట రాజబాబు,మాజీ సడ్పిటీసీ గుడాల అరుణ,మాజీ ఎంపిపి రాణీ బాయి,యువజన నాయకులు అస్సార్ ఖురేషి,దాగం సంతోష్,చక్రధర్,ఐత తిరుపతి రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు డిమాండ్



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని, జూన్ 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపు నిచ్చారు. రైతు భరోసా సమస్యల మీద జూన్ 3వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా ని జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రైతాంగం యెడల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు. ఎన్నికలకు ముందు ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేలకు కుదించి గత సంవత్సరము ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబీ సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు. ఈ సంవత్సరము నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమము ప్రారంభించారని, విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది. కానీ రాష్ట్ర ప్రభుత్వము నేటి కూడా రైతు భరోసా గురించి ఆలోచిస్తున్నట్టుగా కనిపించట్లేదు. కావు న వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, కొలువుల శివ, హన్మకొండ సంజీవ, పస్తం ఎల్లయ్య, గణిపాక ప్రశాంత్, గట్ల నరసింహ రాములు, జగన్నాథం, కార్తీక్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరం వద్ద గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గోదావరి తీరం వద్ద శుక్రవారం గుర్తు తెలియని 65 సంవత్సరాల వృద్ధుడి మృతదేహం గుర్తించినట్టు పోలీసులు తెలిపారు.గోదావరి తీరం వద్ద చేపలు పట్టేందుకు వెళ్ళిన స్థానికులకు శవంగా పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించి గ్రామ పంచాయతీ కారోబార్ కు సమాచారం అందించారు. మృతుడు నీలిరంగు ప్యాంటు,క్రీంరంగు చొక్కా ధరించి పక్కనే గడ్డి మందు బాటిల్ ఉండటంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కారోబార్ సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఫోటోలో కనిపిస్తున్న గుర్తు తెలియని మృతదేహం ఆచూకి తెలిస్తే కాళేశ్వరం ఎస్ఐ నెంబర్ 8712658115 గాని కాళేశ్వరం పోలీసు స్టేషన్ 8712558137 నెంబర్ గాని సమాచారం అందించాలని కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి తెలిపారు.

## రైతులు విత్తన కొనుగోలు రసీదులు భద్రపరుచుకోవాలి




**ప్రజాపక్షం/నెక్కొండ:**రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన సందర్భంలో షాప్ యజమాను ఇచ్చే రసీదును బద్ధపరచుకోవాలని శుక్రవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో జిల్లా వ్యవసాయ శాఖ విత్తన టాస్క్ ఫోర్స్ ఏడిఏ దామోదర్ రెడ్డి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్ ఎస్సై మహేందర్, లు సంయుక్తంగా మండల కేంద్రం లోని పలు విత్తన షాపులను తనిఖీ చేశారు. షాపూర్‌లోని విత్తనాల ప్యాకెట్లు వాటిపై ఉన్న కంపెనీ సీరియల్ నెంబర్లు ముద్రలు స్టాక్ రిజిస్టర్ స్టాక్ ను తదితర వివరాలను పరిశీలించి షాపు నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఏ షాపులో ఎక్కడైన విత్తనాలు కొనుగోలు చేసిన ఆ షాపు యజమాని ఇచ్చారా సీతను భద్రపరుచుకోవాలని నకిలీ విత్తనాలు అయినచో, రసీదు ద్వారా అధికారులు ప్రభుత్వం రైతుకు న్యాయం చేయగలరని అందుకై రైతు తప్పనిసరిగా రసీదులు భద్రపరుచుకోవాలని వారు సూచించారు. ఈతనిఖీల్లో మండల వ్యవసాయ అధికారులు గోపాల్ రెడ్డి, నాగరాజు , ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఫొటో గ్రాఫర్‌పై దాడిని ఖండించిన మండల ఫొటోగ్రాఫర్లు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** హైధరాబాద్‌లోని మేడిపల్లిలో ఫోటోగ్రాఫర్లపై దాడి చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ఫోటోగ్రాఫర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఫోటో గ్రాఫర్లపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ఫోటోగ్రాఫర్లు నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండ ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, కోశాధికారి బాబు, సభ్యులు ప్రదీప్‌కుమార్, శ్రీనివాస్, సతీష్, నాని, సంతోష్, శ్రీకాంత్, సోమేశ్వర్, శేఖర్, రమణ, సురేష్, రమేష్, మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన ధారణ లక్ష్మి నారాయణ అనారోగ్యంతో మృతిచెందగా అమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు రత్నాకర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించాలి

### అఖిల భారత రైతు సంఘం డిమాండ్




**ప్రజాపక్షం / నర్సంపేట :** నకిలీ విత్తనాలను అరికట్టి, రైతాంగానికి ఎరువులు, పురుగు మందులను, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించాలి అఖిల భారత రైతు సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టి కృష్ణ , జక్కుల తిరుపతి డిమాండ్ చేశారు. ఈ వర్షాకాల సీజన్ ప్రారంభంలో రైతులు తమకున్న వ్యవసాయ భూములను సదును చేసుకొని విత్తనాలు నాటబోతున్నటువంటి సందర్భంలో మార్కెట్లో నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ ,రెవెన్యూ పోలీస్ శాఖల పైన ఉందని నిత్యం తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం కూడా ఉంది అని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలభారత రైతు సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న సందర్భంలో రైతుల యొక్క అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొనిమార్కెట్లో విత్తన వ్యాపార వర్గాలు నకిలీ విత్తనాలను అమ్మే ప్రమాదం ఉందని గతంలో రైతులను మోసాలు చేసి నకిలీ విత్తనాలు అమ్మినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని గత సందర్భాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల మీద ఉందని నిత్యం తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలు అమ్ముతున్నటువంటి వ్యాపార వర్గాల లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఈ వ్యవసాయ సీజన్ కు ఒక నిర్దిష్టమైనటువంటి ప్రణాళికను రూపొందించి రైతంగానికి అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ రూపంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం డివిజన్ నాయకులు భోగి సారంగపాణి, భీమగాని మల్లయ్య, ఐలయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు గొర్రె ప్రదీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రహస్యం ఎందుకో?



**ప్రజాపక్షం/టేకుమట్ల:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను అధికారులు అత్యంత గోప్యంగా రహస్యంగా ఉంచడానికి కారణాలు ఏమిటని ప్రజలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటని మండల బిజేపి అధ్యక్షుడు గుర్రపు నాగరాజు అన్నారు. ఈసందర్బంగా ఆయాన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అలసత్వం వహించడం ఎందుకని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే అధికారులు మండలంలోని అధికార పార్టీ నాయకులకు వత్తసు పలుకుతూ ఇందిరమ్మ కమీటి సభ్యులు చేప్పిన విధంగా వినడం సరికాదన్నారు.ఇప్పటికైన అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లిస్టును ఇప్పటికైన గ్రామ పంచాయితిలో లబ్ధిదారుల ఎంపిక లిస్టును అంటించాలని లేనిచో బిజేపి పార్టీ తరుపున ధర్న చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టల మొగిలి,ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, మండల నాయకులు చిలుక మహేందర్,దానవేని కుమార్,చిలుక ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## పౌరులు తమ హక్కులు పొందాలి

### తహసీల్దార్ రామారావు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** సమాజంలోని పౌరులందరు తమ హక్కులను పొందాలని తహశిల్దార్ రామారావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలిన ఆయన సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నెల్లుట్ల జానకి, ఏఎస్ఐ రాజయ్య, ఎంఆర్ఐ ఆంధ్రయ్య, పంచాయితి కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను చంపే పద్ధతి దారుణం

### ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**ప్రజాపక్షం / నర్సంపేట :** ఆదివాసులపై మోడీ ప్రభుత్వం నియంతృత్వ దాడులను ఆపాలని, కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను చంపే పద్ధతి దారుణం మని, మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అంగడి సెంటర్లో గల ఓంకార్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను ప్రజల ప్రాణాలను రక్షించాల్సింది పోయి నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏరివేస్తామని ఏకపక్ష దాడులకు పాల్పడుతూ ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరుపుతూ వందలాది మంది ప్రాణాలను బలికొంటున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు. ఒకవైపు మావోయిస్టులు శాంతియుత చర్చలకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించిన ఎంత మాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఆదివాసి గూడలపై కాల్పులకు పూనుకోవడం సమంజసం కాదన్నారు. మావోయిస్టులను అత్యంత పాశవీకంగా చంపివేసి కనీసం శవాలను సైతం కుటుంబ సభ్యులు ఇవ్వకుండా మనోవేదన గురి చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. శత్రుదేశమైన పాకిస్తాన్ తో చర్చలకు సిద్ధమని ప్రకటించిన మోడీ మన దేశ పౌరులు తమకు నచ్చిన విధానంతో పోరాడుతుంటే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో మార్చుకోవాల్సింది పోయి అందుకు విరుద్ధంగా అధికారం ఉందనే అహంతో మానవత్వాన్ని మంట కలపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి కాల్పులను ఏకపక్ష దాడులను విరమించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని లేకపోతే మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష సామాజిక శక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు ,సీనియర్ నాయకులు నాగెల్లి కొంరయ్య, జిల్లా, డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, బుడిమె సురేందర్, పెద్దారపు కుమారస్వామి తదితరులుపాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పిఏసిఎస్ చైర్మన్



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఖానాపూర్ సబ్ మార్కెట్ యార్డు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షాలతో ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. ఆయన వెంట సిఈఓ ఆంజనేయులు, డైరెక్టర్ వేములపల్లి సునీత, సిబ్బంది రాజు, వినయ్, వీరేష్, మాజీ ఎంపిటిసిలు పోడపూలు, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## యూ ట్యూబర్ చిలుక ప్రవీన్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :**యూ ట్యూబ్ చానల్ నిర్వాహకులు చిలుక ప్రవీన్ ముస్లీంపై విషం కక్కుతూ మహ్మద్ ప్రవక్తపై అనుచిత వాఖ్యలు చేసినందున ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ముస్లింట్ డెవపల్‌మెంట్ కమిటీ అద్యక్షులు జమాల్ షరీఫ్ కోరారు. శుక్రవారం జనగామ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ దామోదర్‌రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ మాట్లాడుతూ చిలుక ప్రవీన్ ఇంగిత జ్ఞానం లేకుండా మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై అనుచిత వాఖ్యలు చేయడం సరియైంది కాదన్నారు. అబ్దుల్ హఫీజ్, అబ్దుల్ రహమాన్, షకీర్‌సాబ్, అన్సర్, సలీం, సయ్యద్ జాంగీర్, ఇక్బాల్, సిరాజ్, జాఫర్ షరీఫ్, అఖీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 1న గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ :** గౌడ కుటుంబంలో పుట్టిన నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదివేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) కృషి చేస్తుందని, అందులో భాగంగానే జూన్ 1న గోపా హన్మకొండ, వరంగల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డులను ఇవ్వనున్నట్లు గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు, గౌడ ప్రతిభా పురస్కారాల ప్రోగ్రాం కన్వీనర్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో ఆశయంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉండి, కడు పేదరికంలో చదవలేని స్థితిలో ఉన్న విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే సంకల్పంతో గత 15 సంవత్సరాల నుండి గోపా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ విద్యార్థినీ, విద్యార్థులను 10వ తరగతిలో 600 మార్కులకు గాను 550 మార్కుల పైన, ఇంటర్మీడియట్ లో



1000 మార్కులకు గాను 950 మార్కుల పైన వచ్చిన విద్యార్థులను గుర్తించి, వారిని పై చదువులకు పోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సహించడానికి గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జూన్ 1న ఉదయం 10 గంటలకు హన్మకొండలోని హంటర్ రోడ్ లో గల గౌడ హాస్టల్ భవనం నందు గౌడ ప్రతిభ పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, గోపా రాష్ట్ర, వరంగల్ ఉమ్మడి జిల్లా బాద్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ విద్యార్థినీ, విద్యార్థులు, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/మంగపేట:**రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కొన్ని అనివార్య కారణాల వాళ్ళ ధవాఖాన ఖర్చుల నిమిత్తం మండలం లోని వివిధ గ్రామాలలోనీ లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిది కావాలని 16 మంది అప్లికేషన్ పెట్టుకోగా 7 లక్షల 28 వేలు రూపాయలు చెక్కుల రూపంలో సిఏంఅర్ చెక్కులను రాగ వాటిని పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మైబూబ్ ఖాన్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, నియోజకవర్గ యూత్ కార్యదర్శి రాంబాబు, పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ బడులల్లోనే

**ప్రజాపక్షం/నిజాంపేట్:** విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడులల్లోనే అందుతుందని ప్రధానోపాధ్యాయురాలు సాగరిక అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో విద్యార్థుల ఇండ్ల లోకి వెళ్లి ప్రభుత్వ బడులల్లో చేపడుతున్న విద్య ప్రమాణాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శేఖర్ పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

# రేగోడ్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం రేగోడ్ లో కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు రేగోడ్ గ్రామానికి 40 ఇందిర ఇండ్లు మంజూరు జరిగాయని 45 రోజుల్లో పనులు ప్రారంభించుకుంటే రద్దు చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కులకర్ణి శ్యామ్ రావు వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా కో ఆప్షన్ చోటు మియా కృష్ణ మల్లికార్జున్ కులకర్ణి తదిలరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాసం గారి స్వరూపకు మంజూరైన రూ. 43వేలు, కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కౌసల్యకు రూ. 12వేలు చెక్కును ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నాయకులు రమణా గౌడ్, యాదాగౌడ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సిలువేరు ఆంజనేయులు, సిలువేరు వీరేశం, మహిపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రకళాశ్రీశైలంయాదవ్, రాకేశ్‌రెడ్డి, సమీర్, సాకెత్, షకిల్ తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్, బిజెపి ఒక గూటి పక్షులే...!

## రాష్ట్రాన్ని...దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి

## డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఎమ్మెల్సీ కవిత ప్రకటనతో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక గూటి పక్షులేనన్న వాస్తవం బయటపడిందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే నీతిని పెద్దలు ఇప్పటికి గుర్తు చేస్తుంటారని, అయితే ఇంట గెలవని కేసీఆర్ గజ్వేల్ ను ఇంకా ఏమి ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసం అభివృద్ధి పేరిట ప్రజలను తప్పుదోవ పట్టించగా, అధికారం కోల్పోగానే కెసిఆర్ ఫాంహౌజ్ కే పరిమితమైనట్లు విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధి పేరిట నిర్వాసితులు, ముంపు బాధితులను నట్టేట ముంచిన కెసిఆర్ కుటుంబానికి ఉసురు తగిలిందని అన్నారు. కాగా గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండగా, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండగా, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మొన గారి రాజు, రాములు గౌడ్, లీగల్ సెల్ నేత సాజిద్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నేతలు సుఖేందర్ రెడ్డి, సమీర్, అజహర్ గుంటుకు శ్రీనివాస్, శేఖర్, జహీర్, రేగొండ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్, బాలు, అరుణ్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహప్రతిష్టాపనకు ఆహ్వానపత్రిక అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామ శివారులో వెలసి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బీసీ నాయకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెలకు, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వానపత్రికలు అందజేశారు. అదేవిధంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర పోచాగౌడ్, తిరుపతిగౌడ్, బుర్ర సత్యంగౌడ్, బుర్ర ఆంజనేయులుగౌడ్, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, బీజేఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, పెద్దపులి వినయ్ తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం:ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రవీంద్ర మోడల పాఠశాలలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. మెగా హెల్త్ క్యాంపులో ఏలాంటి పరీక్షలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సధాశివపేట పట్టణ ప్రజలు ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సదాశివపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆద్యా హాస్పిటల్ ను నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ , విద్యాసాగర్ రెడ్డి, చింత సాయినాథ్, చీల మల్లన్న, డా .కిషోర్ ,ఇంద్రమోహన్ గౌడ్, మైనార్టీ నాయకులు అక్బర్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ దేవతలకు,పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పూజల హరికృష్ణ హాజరై పార్టీ నాయకులతో కలిసి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యదగిరి,కలిమొద్దీన్,గోపాలకృష్ణ,షాబుద్దీన్,లక్ష్మీ,మహిపాల్ రెడ్డి,భిక్షపతి,మహేందర్,శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అహిల్యా బాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ అధ్వర్యంలో లోకమాత అహిల్యా బాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని శనివారం స్థానిక మహాకాళీ మాత, రేణుకా ఎల్లమ్మ తల్లి, పోచమ్మ మాతల దేవాలయాల సంగమ క్షేత్రం లోని అహల్యా బాయి హోల్కర్ చౌక్ ప్రాంగణంలో త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు డాక్టర్ నరేష్ బాబు పేర్కొన్నారు. అతి కార్యక్రమంలో ఫుట్ బాల్ కోచ్ నాగేష్, వాలీబాల్ కోచ్ రాజు, కనకయ్య, కబడ్డీ కోచ్ శివకుమార్, మహేష్, 2 కే రన్ నిర్వాహకుడు అరవింద్, సామాజిక సమరసతా వేదిక కార్యకర్తలు డా. శివకుమార్, డా. నాగేందర్, సందీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు రోజుల్లో ప్రతి గ్రామంలో టిడిపి జెండా ఎగరవేస్తాం

## మహానాడు లో ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్ గౌడ్

**ప్రజాపక్షం/కొల్చారం :** మెదక్ జిల్లా లో టీడీపీ కి పూర్వ వైభవం తీసుకొస్తామని కొల్చారం మండలం సంగయ్యపేట గ్రామానికి చెందిన మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప లో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం టిడిపి పార్టీ అధ్యక్షులు బక్కని నర్సింలు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్, సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జీ పాశికంటి సత్యనారాయణ, గజ్వేల్ ఇంచార్జ్ అశోక్ గుప్తా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణాలో టీడీపీ పూర్వవైభవం తీసుకురావడానికి మావంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మహిళా మండల నూతన అధ్యక్షురాలుగా తలారి మానస, మండల ఉపాధ్యక్షులు మల్లేశం, మండల కార్యదర్శి రామస్వామి గౌడ్, సత్యం, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల...సాగుపై ప్రత్యేక దృష్టి

## యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించగా, పరిశోధన ఫలాలను క్షేత్రస్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా, ములుగులోని యూనివర్సిటీలో ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హార్టికల్చర్ కమిషనర్ షేక్ యాస్మిన్ భాష హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యూనివర్సిటీ సదరన్, నార్తన్ మరియు సెంట్రల్ తెలంగాణ యొక్క జోనల్ హెడ్స్ గత ఏడాది నుండి జరిగిన పరిశోధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, హెడ్ కెవికె రామగిరి కిల్లా ఉద్యాన విస్తరణ కార్యక్రమాలపై చర్చించారు. డాక్టర్ పి.బి.ఆర్ సుందర్ రావు వివిధ అంశాలపై వివరించగా, అనంతరం యూనివర్సిటీకి చెందిన సంబంధించిన ప్రచురణలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఉద్యాన పంటల విస్తీర్ణం 12.96 లక్షలు మాత్రమే ఉందని, గత పది ఏండ్లుగా పంటల విస్తీర్ణం క్రమంగా తగ్గుతుందని తెలిపారు. ఎంఐడిహెచ్ ద్వారా రూ 145 కోట్లు హార్టికల్చర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, అవసరం ఉన్న రైతులను గుర్తించి వారికి ట్రైనింగ్ మరియు వారి యొక్క సబ్సిడీలకు ఉపయోగిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్, మిగతా పంటలు పండించే రైతులకు వేర్వేరు విధాలుగా డ్రిప్పు ఫెసిలిటీ కలిపిస్తోందని, గత దశాబ్ద కాలంగా నేషనల్ సీడ్ సర్టిఫికేషన్ ద్వారా రైతులు విత్తనాలు కొనుగోలు చేయకపోవడం పట్ల ఆమె స్పందిస్తూ విత్తన క్వాలిటీ పరిశీలనకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన రైతులకు సీడు మరియు సీడ్లింగు ధర చాలా కీలకమైన పాత్ర వహిస్తుందని, ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ, బీసీ రైతులకు 90 శాతం సబ్సిడీ మరియు ఇతర రైతులకి 80 శాతం సబ్సిడీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగవాన్, డాక్టర్ వీనా నాయక్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, డాక్టర్ అనిత కుమారి, డాక్టర్ సుచిత్ర, శ్రీ మహేందర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సైదయ్య, డాక్టర్ వెంకటలక్ష్మి, వీణ జోషి తదితరులు పాల్గొన్నారు.



## బి.ఆర్.ఎస్ నాయకుని అంతక్రియలో మెదక్ మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధి లోని యూసుఫ్‌పేట్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పెద్దన్న గారి శశిధర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం యూసుఫ్‌పేట్ గ్రామం చేరుకొని శశిధర్ రెడ్డి అంతక్రియలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యూసుఫ్ పేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్, తాజా మాజీ ఎంపీటీసీ జ్యోతి సాయిలు, ఆరెపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రావు, యూసుఫ్‌పేట్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రావు, గోపాల్,అశోక్,ఉమా మహేశ్వర్, వెంకొబా తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/కొండపాక:** జూన్ మూడు నుంచి మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహసీల్దార్ శ్యామ్ తెలిపారు.మూడున రాంపల్లి, 4న కమ్మంపల్లి, 5న మర్పడగ, 6న గిరాయిపల్లి, 9న సిరిసినగండ్ల, 10న దమ్మక్కపల్లి, 11న కొండపాక, 12న జప్తి నాచారం, 13న దర్గా, 16న బందారం, 17న అంకిరెడ్డిపల్లి, 18న దుద్దెడ, 19న విశ్వనాథపల్లి, రవీంద్రనగర్, 20న తిమ్మారెడ్డిపల్లి, వెలికట్ట గ్రామాల్లో సదస్సులు జరుగుతాయని వివరించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/దుబ్బాక:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ చెక్కులను 150 మంది లబ్ధిదారులకు శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజల బాగోగులు చూసే నాథుడే కరవయ్యాడని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీని బండకేసి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య , స్థానికలు నాయకులు ఉన్నారు. అక్బర్‌పేట భూంప ల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామం లో పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలో ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బాలుడి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

# పార్టీ కార్యకర్తలకే... కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే వర్తింపజేస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన యువతను పక్కనపెట్టి రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రజల సొమ్ము రూ 6 వేల కోట్లను అప్పనంగా ఆ పార్టీ కార్యకర్తలకు వర్తింపజేస్తున్నట్లు విమర్శించారు. ప్రజా పాలన పేరిట సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినట్లు ఆరోపించారు. అప్పులు పుట్టడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి మాట్లాడడం దారుణమని, అలాంటప్పుడు ప్రజాధనాన్ని కార్యకర్తలకు ంపచుడేమిటని నిలదీశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పథకాలను రద్దు చేసిన సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడాల్సి ఉండగా, తెలంగాణలో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను వర్తింపజేయని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీయొద్దీన్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర నేత దేవి రవీందర్, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, నేతలు పురం రవీందర్, మర్కంటి కనకయ్య, నర్సింగరావు, పాల రమేష్ గౌడ్, అహ్మద్, మద్ది నరేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:**విధి నిర్వహణలో పోలీసులు ప్రజల మన్ననలు పొందాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. శుక్రవారం తొగుట పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రికార్డులను, రైటర్ రూమ్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకొని సంబంధిత యజమానులను త్వరగా అప్పగించాలని ఎస్ఐకి సూచించారు. అన్‌లైన్ గేమ్, జూదం, బెట్టింగ్ వాటిపై నిఘా పెంచి పీడీఎస్ రైస్ ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నరు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశికణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగావిధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. డ్రగ్స్ దాని ప్రభావం సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ నర్సింలు, సీఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్‌రావు, సీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ, శ్రీధర్, రాయపోల్ ఎస్ఐన రఘుపతి తదతరులు ఉన్నారు.


# క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు ఆర్వీఎం వైద్య సంస్థ ప్రయోగశాల

### కేడావర్ "రొటేటర్ కఫ్ టియర్" పై వైద్య విద్యార్థులకు శిక్షణ



**ప్రజాపక్షం/గజ్వేల్:** క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు ఆర్వీఎం వైద్య సంస్థ ప్రయోగశాల కానుండగా, పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందిస్తూ మెప్పు పొందుతున్నట్లు ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల, చైర్మన్ డాక్టర్ యాకయ్య పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి లోని మెడికల్ కళాశాలలో హైదరాబాద్ ఆర్థోస్కోపీ ఫౌండేషన్ మరియు ఆర్వీఎం మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ‘‘హైదరాబాద్ షోల్డర్ కోర్స్ 2025” వర్క్‌షాప్ నిర్వహించి వైద్య విద్యార్థులకు కేడావర్ పై మరమ్మతు చేయలేని రొటేటర్ కఫ్ టియర్ పై నిష్ణాతులైన వైద్యులచే అవగాహన కల్పించారు. ఇందులో జాతీయ, అంతర్జాతీయ ఆర్థోపెడిక్ నిపుణులు పాల్గొన్నారు. ఆర్థోపెడిక్ విభాగంలో వివిధ శస్త్ర చికిత్సలు నిర్వహించే ఫ్రాన్స్ దేశానికి చెందిన డాక్టర్ జీన్ గ్రింబర్గ్, డాక్టర్ జీన్ కానీ, లిథవేనియాకు చెందిన డాక్టర్ విటోరాస్ జెర్మోలాజేవాస్, దక్షిణ కొరియాకు చెందిన డాక్టర్ ఛాంగ్ హీ బేక్, హైదరాబాద్ కు చెందిన కిమ్స్ సన్‌షైన్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, రెనోవ సెంచురీ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ శ్యామ అనూప్ రెడ్డి, ఆస్ట్రేలియా కు చెందిన డాక్టర్ అశిష్ గుప్త తదితర వైద్య ప్రముఖులు తమ అనుభవాలను వైద్య విద్యార్థులకు వివరించగా, కాగా అదనంగా త్రీడి సిమ్యులేటర్ మరియు ఆర్ఎస్ఏ సాబోన్ వర్క్‌షాప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి తమ ఆసుపత్రికి గౌరవాన్ని తెచ్చి పెట్టిందని చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో శ్రీనివాసరావు వివరించారు.

## సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఆధునిక పరిజ్ఞానం పెరిగిన కొలది సైబర్ నేరగాళ్ళు నూతన పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని నిజాంపేట ఇంచార్జ్ ఎస్ఐ సృజన అన్నారు. ఈ మేరకు నిజాంపేట లో మాట్లాడుతూ, ఎవరైనా కొత్త వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నాం. మీ ఫోన్ కీ ఓటీపీ వచ్చింది. చెప్పండి అంటూ ఫోన్ చేస్తే నమ్మవద్దన్నారు. అలాగే లోన్ అప్ ల వేధింపులకు చాలా మంది బలివుతున్నారని ఎవరు కూడా లోన్ అప్‌లను నమ్మవద్దన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లయితే 1930కు కాల్ చేయాలన్నారు.

## వివాహానికి వేడుకలోఎమ్మెల్సీ అంజిరెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య కుమారుని వివాహానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో మంజీరా గార్డెన్ లో సుంకరి కిష్టయ్య కుమారుడు బీజేవైఎం సెల్ జిల్లా కన్వీనర్ (వరుడు) సతీష్,( వధువు) స్వర్ణ వివాహానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిల్లా నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లాలోని ఆదర్శ పాఠశాల అవర్ లీ బేసిక్ టీచర్స్ రెగ్యులరైజ్డ్ వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్సీ వినతిపత్రం అందజేశారు. వీరి వెంట కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, నాయకులు బికొండ రాములు, సంతోష్, ప్రసాద్, లక్ష్మణ్, భాగయ్య తో పాటు తపస్ జిల్లా నాయకులు చల్ల లక్ష్మణ్, సుంకరి సాయిలు మార్గం రాజు తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రజాపక్షం/కొండపాక:** కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కుకునూరుపల్లి సత్తయ్య అన్నారు.మెగా పిటిఎం బడిబాట సందర్భంగా శుక్రవారం కుకునూరుపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటుకు పిల్లలను పంపించి డబ్బులను వృధా చేసుకోవద్దని ప్రైవేటు పాఠశాల లకంటే ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్య, సంస్కారం అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ ప్రతిష్ఠ మహోత్సవాలు



**ప్రజాపక్షం/కొండపాక:** కుకునూరుపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పునర్నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రేణుక ఎల్లమ్మ తల్లి సహిత జమదగ్ని మహర్షి ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి.రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా యంత్ర విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు.అనంతరం రేణుక ఎల్లమ్మ కళ్యాణం పురోహితులు కన్నుల పండుగగా నిర్వహించారు.అమ్మవారికి భక్తులు ఒడిబియ్యం సమర్పించారు.సాయంత్రం ఎల్లమ్మ తల్లి బోనాలు మహిళలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు.ప్రతిష్ఠ మహోత్సవాల్లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి, డిసిసిబి బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, కొండపాక ఏఎంసీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్‌రెడ్డి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్‌లతో పాటు పలువురు నాయకులు గౌడ సంఘం ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.

**మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి**

మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడే భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.ప్రతిష్ఠ మహోత్సవాల్లో పాల్గొన్న ఆయన భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.ప్రతి వ్యక్తిలో భక్తి భావం పెంపొందాలని సాటి వారిలో భగవంతుడిని చూడాలని పేర్కొన్నారు.ఏ రూపంలో ఉన్న భగవంతుడు ఒకటేనని అన్నారు.దైవ స్వరూపాన్ని మనసులో పూర్తిగా నింపుకుంటే ప్రశాంతత ఉంటుందన్నారు.భక్తి భావం ఉంటే సరిపోదని, దాతృత్వం ,బాతృత్వం, మాతృ పితృ సేవతో పాటు గురుసేవ, సమాజ సేవ ఉన్నపుడే నిజమైన పూజ అని, తల్లి ,తండ్రి ,అత్త, మామ, గురువు, ఆపదలో ఆదుకున్న వ్యక్తులను గౌరవించాలని వారికి సేవ చేయడమే అన్ని దానాల కన్నా మిన్న అని అన్నారు.వ్యక్తి శాశ్వతం కాదని వ్యవస్థ శాశ్వతమన్నారు.భగవంతుని చూడడం వేరు భగవంతుని దర్శించుకోవడం వేరన్నారు.కష్టం వచ్చినప్పుడు మాత్రమే దేవుడు గుర్తొస్తాడు సుఖం వచ్చినప్పుడు కూడా ఆ పరమాత్ముని గుర్తు చేసుకున్నవారే నిజమైన భక్తుడన్నారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు









## కాళేశ్వరంలో

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరంలో శుక్రవారం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాపు, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా నిండు నూరేళ్ళు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని కోరుతూ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు మృత్యుంజయ హోమం నిర్వహించి, అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ఆయన కుటుంబ సభ్యుల పేర్ల మీద స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కాళేశ్వరం శ్రీపాద కూడలి వద్ద మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మన్ ఆధ్వర్యంలో కేక్ కట్ వేడుకలు జరుపుకున్నారు. వేర్వేరుగా జరిగిన ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు గందెసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, కాంగ్రెస్ నాయకులు గందెసిరి మధుసూదన్,సుంకరి మహేష్, కంకణాల బాపు, కావేరి రామకృష్ణ, పెంటి శ్రీకాంత్, రజాక్, ఇమ్రాన్, సమద్, మండల నాయకులు కొండగొర్ల సంతోష్, యువజన నాయకులు షకీల్, అమృతం సారయ్య,లేతకరి రవి,ఇనుముల సదువలి,తూనూరి సంతోష్,పానెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ మండలకేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రేస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద కాంగ్రేస్ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబుకు ప్రత్యేక స్థానం ఉందని మంథని నియోజకవర్గాన్ని తీర్చిద్దిడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.తన తండ్రి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పరితపించే వ్యక్తి శ్రీధర్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాబు,పిఏసిఎస్ చైర్మెనవ చల్ల తిరుపతి రెడ్డి,మాజి ఎంపిటీసీ ఆకుతోట సుదాకర్,యువజన అధ్యక్షుడు కట్కం అశోక్నాయకులు శ్రీనివాస్ రెడ్డి,విలాస్ రావు,అస్రార్ ఖురేషి, ఐత తిరుపతి రెడి,కోట సమ్మయ్య,సంతోష్,చక్రధర్,తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్లలో

**ప్రజాపక్షం/మల్హర్:** మండల కేంద్రమైన తాడిచర్లలో శుక్రవారం ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొం డయ్య, వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ మలహల్ రావు, మండల రాహుల్, గడ్డం క్రాంతి కుమార్, తిరుపతిరావు, అశోక్ రావు, రాజు, ఉదయ్, చంద్రయ్య, ప్రభాకర్, ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి**
తెలంగాణ ఐటి, ఇండస్ట్రియల్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. నాడు తెలంగాణ బిల్లును అసెంబ్లీలో మొట్టమొదటిసారి ప్రవేశపెట్టి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసినటువంటి మహోన్నతమైన నాయకుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఐటీ మంత్రిగా విదేశాల నుండి అనేకమైన పెట్టుబడులు తీసుకొస్తూ ఈ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలిచే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు కలకాలం జీవించాలని బట్టు కరుణాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడ బడిదల ప్రసాద్, తరుణ్ రాజు, అఖిల్, ప్రవీణ్, తిలక్, వినోద్, మధుకర్, అశోక్ వీరేందర్, శివ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన హృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 56 వ జన్మ దినోత్సవ వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లూరి మధు, బేతల్లి మధుకర్ రెడ్డి, పసునూటి రాజేందర్, చల్లూరి సమ్మయ్య, జోగ బుచ్చయ్య, పానుగంటి శ్రీనివాస్, భౌతు రాజేష్, పొనగంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, షేక్ హుస్సేన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరీ పత్రాలు సిద్ధం చేయాలి

- వర్షాలతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-ఇందిరమ్మ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి
-విత్తనాల కొరత లేకుండా చూడాలి
-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.




ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ పంచాయతీ రాజ్శాఖ వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం 50 నుండ ఒక లక్ష రూపాయల రాజీవ్ యువ వికాస్ ఋణాలు మంజూరు ఫైనల్ లిస్ట్ ఎంపిడిఓలు ,జిల్లా కార్యాలయాలకు వెంటనేపంపించాలని ఆదేశించారు. జూన్ 2న ప్రోసిడింగ్స్ అందించడం జరుగుతుందని ,బ్యాంకర్ రాజీవ్ యువ వికాస్ ఋణాలు మంజూరు సహకరించాలన్నారు. జూన్ మాసంలో రావలసిన వర్షాలు పది రోజులు ముందుగానే వచ్చాయని అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ ముందు జాగ్రత్తలు తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ సీడ్ స్టాకు పెట్టలన్నారు. టాస్కోఫోర్స్ తనిఖీలు చేసి ఏంఏఓ .ఏఈఓలు రైతులకు కావలసిన సమాచారం అందించాలన్నారు. దాదాపు పది సంవత్సరాలు తరువాత ముందుగా ఋణపవనాలలు వచ్చాయన్నారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పచ్చిరొట్టే విత్తనాల కొరత లేదని తెలిపారు. వర్షాలకు పంట నష్టం అంచనా వేసి రిసోర్లు అందించాలనీ ఆదేశించారు. ఉద్యానవన శాఖ అయిల్ ఫామ్లో పంటలను రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో వానాకాలం సీజన్కు పంటల సాగు ప్రణాళిక విత్తనాలు ఎరువుల లభ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టాస్క్ పోర్స్ టీమ్ను సిద్ధం చేయాలని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు రాపిడ్ రెస్పాన్స్ వాహనాలను సిద్ధం చేయాలన్నారు. మున్సిపల్ పట్టణాలు గ్రామాలలో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టి వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్, శాఖల సమన్వయంతో శానిటేషన్ పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ నీటి సమస్య లేకుండా చూడాలని ,వాటర్ పరీక్షలు చేపట్టాలని క్లోరినేషణ్న్ చేయాలని వాటర్ ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆరోగ్య రక్షణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి డెంగు ,మలేరియా కిట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. నీటి నిల్వ లేకుండా ఇంటింటి సర్వే చేయాలని వారికి అవగాహన కల్పించాలని ఇంటింటికి తిరిగి రికార్డు మేయిన్టెనెన్స్ చేయాలని పేర్కొన్నారు. ఇళ్ల మద్య నీటి నిల్వలు లేకుండా అవగాహన చర్యలు చేపట్టాలనీ కాని వడగడ్డిన నీళ్లు తాగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రైడే ఫ్రైడే నిర్వహించడమే కాకుండా ప్రతి రోజు ఫ్రైడే గా నిర్వహించాలని వసతి గృహాలలో పాఠశాలల ప్రాంగణాలో చెత్త లేకుండా శుభ్రం చేయాలని గ్రౌండ్ శుభ్రం చేయాలన్నారు. వాటర్ ట్యాంక్ వద్ద క్లోరిన్ చేయాలి డాక్టర్లకుబయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. అధికారులు హెడ్ క్వార్టర్, విడిచి పెట్టోదన్నారు. వర్షాకాలంలో పురాతన భవనాలను ముందుగానే గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందుగానే చర్యలు చేపట్టాన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, డిఆర్ ఓ పద్మజ రాణి ,సంబంధిత జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు ,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్థలాల నివాసితులకు పట్టాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ నస్పూర్ :** నస్పూర్ పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో బాధిత ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ ఇంటి పన్నులు కడుతున్న పేద ప్రజలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి, పట్టాలు ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మందమర్రి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం వ్యాప్తి పెరిగిందని, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు న్యాయం అందేలా చూస్తున్నామని చెన్నూర్ ఎంఎల్ఎ వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి బి వన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకం గతంలో ఐదు లక్షలు కాగా, ప్రస్తుతం పది లక్షల వరకూ చికిత్స పొందే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందని, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పెద్దఎత్తున ప్రజలకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మ ణ్, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడు నెరవట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, గడ్డం రజని, సంతోష్, నర్సింగ్ పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం



**ప్రజాపక్షం/ తాండూర్ :** తాజా విద్యాసంవత్సరానికి ఉచిత పాఠ్యపుస్తకాలను అన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తున్నామని మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు. తాండూరు మండల వనరుల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి మండలంలోని అన్ని పాఠశాలలకు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచిత పాఠ్యపుస్తకాలను నేటి నుండి పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ




**ప్రజాపక్షం / మందమర్రి :** 1975వ సంవత్సరంలో బివి. రామన్ చేతుల మీదుగా ప్రారంభమైన సింగరేణి ఉన్నత పాఠశాల 2025వ సంవత్సరానికి 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వర్ణోత్సవాల వేడుకల ఏర్పాటుకు లోగోను ఎడ్యుకేషన్ సెక్రటరీ జి. శ్రీనివాస రావు, జిఎం దేవేందర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెక్రటరీ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, 50 ఏళ్ల సింగరేణి పాఠశాల ఒక మహా వృక్షం లాంటిదని, ఇక్కడి నుండి వేల మంది విద్యార్థులు పలు ప్రభుత్వ, సింగరేణి సంస్థలలో ఉన్నతాధికారులుగా స్థిరపడ్డారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసాన్ని అందించిన సంస్థగా ఇది ప్రఖ్యాతి చెందిందని అన్నారు. స్వర్ణోత్సవాల వేడుకలకు దేశ విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులు, ప్రస్తుత, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం మాట్లాడుతూ, సింగరేణి పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే సంస్థగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అత్యుత్తమ శిక్షణ కలిగిన ఉపాధ్యాయ బృందం పాఠశాలకు ప్రత్యేక బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు బీరం రవి, రోల్ల శ్రీకాంత్, సకినాల రాజు, సమ్మయ్య, సత్యనారాయణ, మణిరాజ్, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే జైలు శిక్ష తప్పదు



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా తప్పదని డిసిపిఒ బూర్ల మహేష్ స్పష్టం చేశారు. శుక్రవారం చెడ్వాయి కొత్తగూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో, డిసిపిఒ బూర్ల మహేష్ తన బృందంతో కలిసి అక్కడికి చేరుకొని బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్ల అమ్మాయిల భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, చట్టపరంగా ఎలా ఇబ్బందులు ఎదురవుతాయో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా స్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, బాల్య వివాహం చేసిన వారికి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడంతో పాటు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే చట్టం అమల్లో ఉందన్నారు. 2030 వరకు బాల్య వివాహ రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న కార్యక్రమానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా పని చేస్తోందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే 1098 లేదా 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ రవళి, సూపర్వైజర్ హసీనా, కానిస్టేబుల్ సురేష్, సాయిలత గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**ప్రజాపక్షం / హాజీపూర్ :** భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 అమలులో భాగంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ భారీ స్థాయి లో చర్యలు చేపట్టిందని, ఈ క్రమంలో జూన్ 3 నుంచి 18 వరకు హాజీపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సదస్సులను రెండు ప్రత్యేక రెవెన్యూ టీమ్‌ల ద్వారా నిర్వహించబడతాయని, ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఆయా గ్రామాల్లో అధికారులు ప్రత్యక్షంగా హాజరై మండలంలోని అన్ని గ్రామాల్లో భూ సమస్యలను పరిశీలిస్తారని తెలిపారు. భూ భారతి 2025లో ఇప్పటికే మీసేవ ద్వారా దరఖాస్తు చేసి ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్నవారిని మినహాయించి, మిగిలిన భూ యజమానుల పట్ల ఈ సదస్సుల్లో దృష్టి సారించనున్నారని, పట్టాదారుల పాస్ పుస్తకంలో లోపాలు, పేరు నమోదు కాని భూములు, విస్తీర్ణంలో తేడాలు లేదా ఇతర భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్న రోజున ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా రైతు వేదికల్లో ప్రజలు హాజరై తమ సమస్యల వివరాలతో అర్జీలు సమర్పించాలని, ప్రతీ గ్రామ భూ యజమానులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూముల సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



**ప్రజాపక్షం / బాన్సువాడ :** దేశంలో రైతాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతుల కుటుంబాలలో ఆనందం వెల్లి విరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందినందుకు ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరిచేందుకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం వల్ల వ్యవసాయం పట్ల రైతులకు ఆసక్తి కనబరిచినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిదుర సాయిలు, బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, రాజు, గంగారాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి పీఠం విగ్రహ పునః ప్రతిష్టాపన



**ప్రజాపక్షం / బాన్సువాడ :** వర్ని మండలంలోని పాత వర్ని గ్రామంలో త్రి శక్తి పీఠం మహా కాళి మహాలక్ష్మి మహా సరస్వతి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితులు గోవింద శర్మ అర్చకత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతుంది. శుక్రవారం యాగశాల ప్రవేశ కార్యక్రమంతో పాటు పుణ్యాహవాచనం, హోమం కార్యక్రమం నిర్వహించారు. హోమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు గోవింద శర్మ, శ్రీకాంత్ శర్మ, ప్రశాంత్ శర్మ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతీ వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ పనులు పకడ్బందీగా చేపట్టాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం సిబాబు కాలనీని శుక్రవారం ఆయన సందర్శించారు. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో గమనించి పారిశుధ్య కార్మికులచే డ్రైనేజిలను శుభ్రం చేయించారు. గ్రామంలోని వార్డుల్లో పారిశుద్ధ్యం లోపించకుండా మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని నివాస ప్రాంతాల్లో ప్రతీ రోజు ప్రణాళిక ప్రకారం పారిశుద్ధ్యం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎంపిడిఒ వెంట కార్యదర్శి మహేష్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కును పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కును అందచేశారు. చెక్కు మంజూరు అయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు టప్పా సాయిలు, భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి, అబ్దుల్ ఖాధర్, తిరుమలేష్, సుమన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## స్వాగత సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బోధన్ :** పద్మశ్రీ అవార్డు స్వీకరించి మే 31న వరంగల్‌కు వస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వాగత సభను ఎమ్మార్పీఎస్ అనుబంధ శ్రేణులు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లింబూర్ లక్ష్మ ణ్ కోరారు. శుక్రవారం సాలూరా మండల కేంద్రంలో ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ అధినేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి వరంగల్ రైల్వే స్టేషన్‌లో భారీ ఎత్తున ఘనంగా స్వాగతం పలికాలని కోరారు. సమావేశంలోదమ్మన్ సుభాష్, రాజు, లస్మయ్య, సాయి, లాలయ్య పాల్గొన్నారు.

## వ్యక్తిపై గంజాయి కేసు నమోదు

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణం ఉద్మీర్ గల్లీకి చెందిన తాహెర్ అనే వ్యక్తి నుంచి 130గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. గంజాయి ని స్వాధీనం చేసుకొని తాహెర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చండి

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రం నుంచి వడ్యాట్, చౌట్‌పల్లి వెళ్లే మార్గమధ్యలో వర్షకాలంలో ముసలమ్మ చెరువు నుంచి వచ్చే నీరు ప్రవహించడంతో వాగుపైన గల చౌటపల్లి వెళ్లే రోడ్డు గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినందున రోడ్డు గుంతలమయం కావడంతో వడ్యాట్ తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు గుండా పగలు రాత్రి ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్ర వాహనాలపై ఎంతోమంది రాకపోకలు సాగిస్తారన్నారు. దీంతో పలువురు గుంతల వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాల వల్ల రోడ్డు దెబ్బతినడంతో మరమ్మతులు చేశారని, కానీ పనులు నాసిరకంగా జరగడంతో మళ్లీ అక్కడక్కడ గుంతలు పడ్డాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డును బాగు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.